కథ

# సరికొత్త సమస్య

'ప్రమాదం పాలైన గుర్తుతెలియని వ్యక్తి'

అది ఆ వార్త టైటిల్. కింద ఉన్న వివరాలు చదవకనే పోదును. కాని, అందులో 7075 అని ఒక అంకె వుంది. దానికి ముందు ఎ.పి.9 అని వుంది. ఇది నాగరాజు స్కూటరు నెంబరు. అందుచేత ఐటమ్ అంతా చదివాను. ఒకవేళ నాగరాజు తన స్కూటర్ ఎవరికో ఎరువిస్తే అతగాడు ఏదైనా యాక్సిడెంట్ చేసేడేమో. లేదు... అతనే యాక్సిడెంట్‌లో నిన్న సాయంత్రం చిక్కుకున్నాడు. ఎందుకంటే 'చుట్టూరా కొద్దిపాటి నలుపు తెలుపు జుట్టున్న పూర్తి బట్టతల వ్యక్తి' అని వుంది. 'ఈ వ్యక్తి జేబులో ఉన్న కాగితాలలో [illegible] ఎకౌంట్లూ, మద్రాసు, విశాఖపట్నం, విజయవాడలలో గల ముగ్గురి అడ్రసులు మాత్రం ఉన్నాయి' అని ఉంది.

'తీవ్రమైన గాయాలతో ఉన్న ఈ వ్యక్తి గాంధీ హాస్పిటల్‌లో మేల్ సర్జికల్ రెండవ వార్డులో ఉన్నారు' అని వుంది.

''కళ్యాణీ! ఒకసారి వెళ్లి ఇతను మన నాగరాజు అంకుల్ అవునో కాదో చూసి నాకు ఫోన్ చెయ్యి. నేను ఈలోపుగా నాగరాజు ఇంటికి కాంటాక్ట్ చేసి అక్కడికి వస్తాను''

నా మాట విన్న కళ్యాణి మోపెడ్ తీసి బయలుదేరింది.

★ ★ ★

నాగరాజు చిన్ననాడే రాష్ట్రప్రభుత్వ సర్వీసులో చేరి చెప్పుకోదగినంత మంచి ఉద్యోగం ఎనిమిదేళ్లు పనిచేసి ఈ మధ్యనే రిటైరయ్యాడు. పెన్షన్ కమ్యుటేషను వాడని, సెలవురోజుల జీతానికి సమానమైన అలవెన్సు, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ-ఇలా అమాంబాపతులన్నీ కలిపి సుమారు ఎనిమిది లక్షల రూపాయలు చేతికొచ్చాయి. పెద్దకొడుకు అమెరికాలో ఉంటున్నాడు. కూతురు ఢిల్లీలో బేంక్ ఆఫీసర్. రెండవ కొడుకు సినిమాల్లో చేరాడు. కిందటేడు ఏవో పిక్చర్‌లలో చిన్న పాత్రలలో కన్పించేడు గానీ ఈ ఏడు దశ తిరిగింది. ఫిబ్రవరిలోనే వాడికి హీరో ఛాన్సు దక్కింది. ఆ సినిమా ఏప్రిల్‌లో విడుదలై చాలా పేరు తెచ్చుకుంది. మార్చిలో మొదలెట్టిన ఇంకో సినిమాతో అబ్బాయి హీరోయిజం స్థిరపడి- ఇతగాడిని హీరోగా పెట్టుకొని సినిమా తీస్తే కోట్లు రాల్తాయి అనిపింపచేసుకుంది. మూడవ సినిమా ఆ అబ్బాయి నిర్మా[illegible] ప్రకారం నడిచింది. కొనుక్కున్న ఇల్లు నాగరాజుదే గాని అందులో మూడు గదులలోనూ ఉన్న డబ్బు మాత్రం చిన్న కొడుకుదే. హాలులో ఉన్న జంబో అల్మైరాలో లాకర్‌లో వున్న ఇండియన్, ఫారిన్ చెక్ బుక్కులకి సంబంధించిన నిల్వలన్నీ పెద్దకొడుకు పేరనీ, నాగరాజు భార్య మందాకిని పేరనీ ఉన్నవే. నాగరాజుకి సుమారు ఆరు వేల రూపాయల పెన్షన్ నిర్ణయమైంది. ఫ్యామిలీ పెన్షన్ 2,136ట. నాగరాజు ఇంకొక పన్నెండేళ్ళు జీవించగలడని అంచనా వేసి డాక్టర్లు అతను రిటైరైనప్పుడు ఇచ్చిన సర్టిఫికేటు ఆధారంగా అతను అప్పుడు తన పేర కొనుక్కున్న ఈ ఇంటికి రిటైర్మెంట్ డబ్బు కాక కొరత పడిన రెండున్నర లక్షల రూపాయలకు గానూ ఇంకా పెన్షన్ 5,932 రూపాయలలో నెలకి 2,660 చొప్పున వసూలు చేసుకొనే పద్ధతిలో ఒక బాంకు వారు అప్పు ఇచ్చేరు. నికరంగా అతనికి 3,272 వస్తున్నా, అందులో ఎపార్ట్‌మెంట్ మెయింటెనెన్స్ 500, కరెంటు ఛార్జీలు 1400, ఫోను బిల్లు 1250 పోగా 122 రూపాయలు మాత్రం జేబులోకి వస్తున్నాయి. సర్వీసులో ఉన్నప్పుడు లోను తీసుకొని కొన్న కారుని, 'సినిమా కొడుకు' పెట్రోలు పోసుకుని డ్రైవర్ జీతం తనే పెట్టుకుని వాడుకుంటున్నాడు. ఆ అబ్బాయి చదువుకుంటున్నప్పుడు అతని పేర కొన్న స్కూటరు ఇప్పుడు నాగరాజు నడుపుతున్నాడు. ఉద్యోగుల సంఘం వాళ్ళకి సలహాలివ్వాలని, పెన్షనర్ల సమస్యల మీద మెమోరాండాలు తయారుచెయ్యాలని, పాత స్నేహితులని పలకరించాలని, ఎక్కడో ఏదో సంగీత కచేరీ జరుగుతూంటే స్వయంగా వెళ్ళి ఆస్వాదించాలనీ-ఇలా రకరకాల చిల్లర మల్లర పనులు ఆ స్కూటరు మీద తిరుగుతూనే చేస్తాడు. పెట్రోలుకీ, బండి తగిలించే చిన్న చిన్న రిపేర్లకీ, ఎక్కువ తిరుగుడు వల్ల సంభవించే అదనపు ఫల, ఆహార పానీయాలకీ-నాగరాజు చేతికి రావలసిన 3,272లో జేబులోకి చేరుతున్న 122 రూపాయలు ఏమూలకీ చాలవు. అందుచేత నాగరాజు తనింట్లో తనే ప్రతినెలా సుమారు 2,500 అప్పుచేస్తుంటాడు. ఇలా రోజూనో, రెండ్రోజులకొకసారో అదేదో సినిమాలో ఒక (అప)హాస్యపాత్ర 'ఇంత కూరుంటెయ్యమ్మో' అని అడిగినట్టు భార్యనో, కొడుకునో 'ఓ వంద ఉంటే చూడు, నాకో రెండు వందలు కావాలి' అని అడుగుతూ ఉండడం నాగరాజు కోడలికే కాక భార్యకి, ఆ ఇంట్లోనే కాలక్షేపం చేస్తున్న ఆవిడ మేనత్తకీ కూడా నచ్చటం లేదు. ''మీ అబ్బాయి సినిమా ఫీల్డులో హీరోగానూ, నిర్మాతగానూ సంపాదించిన డబ్బులో ఈ ఇంటికి గానూ చేసిన అప్పులో ఇంతకు ముందు తీర్చినదికాక మిగిలిన నికరంగా తేలిన రెండు లక్షలూ తీర్చేస్తే నీ పెన్షన్ అంతా నీ చేతికి దొరికి ఇలా ప్రతిరోజూ మీవాళ్ళని ఇబ్బందిపెట్టే పరిస్థితి తప్పిపోతుంది'' అని నేను ఒకటికి రెండుసార్లు విడిగానూ, వాళ్ళందరి ముందునూ కూడా చెప్పేను. కాని నాగరాజు పేరు ఏదైతే అవనీగానీ, మనిషి మాత్రం (విషమేకాక) కోరలు కూడా లేని బురద పాము వంటివాడు. అందుచేత అతను ఆ దినయాచన కర్మ నుండి తప్పించుకోలేకపోతున్నాడు.

★ ★ ★

''హలో..ఇది 3318155. మీ ఫోన్ కాల్‌ని మేం వెంటనే స్వీకరించి సమాధానం చెప్పలేకపోతున్నందుకు విచారిస్తున్నాం. మీ నెంబరూ, మీ సందేశం బీప్ అనంతరం చెప్పినట్లయితే మేము కొద్దిసేపు తరువాత పరిగణించుకోగలము'' అని వచ్చింది జవాబు నాగరాజు ఇంటి నంబరుకి ఫోన్ చేస్తే. దీంతో రెండు సంగతులు నాకు స్ఫురించాయి. యాక్సిడెంట్ జరిగినది నాగరాజుకేననీ, అతని కుటుంబ సభ్యులు యావన్మందీ వార్తాపత్రికలో వచ్చిన ఐటమ్ చూసి గాంధీ ఆసుపత్రికి వెళ్ళిపోయి ఉంటారనీ. ఎందుకైనా మంచిదని మళ్ళీ అదే నంబరు డయల్ చేసి, ఆ యాంత్రిక సూచన తరువాత వచ్చిన బీప్ వినగానే ''నేను సుబ్బరామయ్యను మాట్లాడుతున్నాను. ఈరోజు 'తెలుగునేల' పత్రికలో మూడవ పేజీలో ఐటమ్ చూడండి. నాగరాజు పరిస్థితి నాకు వీలైనంత త్వరగా తెలియజేయండి'' అని ఫోన్ పెట్టేశాను.

మా అమ్మాయి వెళ్ళింది కదా! నాగరాజు కుటుంబ సభ్యులంతా 'అక్కడే' ఉన్నారు కదా! అందుచేత నేను గాంధీ ఆసుపత్రికి ఇప్పుడప్పుడే వెళ్ళనవసరం లేదు. దమయంతి మార్కెట్ నుంచి వచ్చాకనే బయలుదేరవచ్చును.

★ ★ ★

నలభై నిమిషాల తరువాత ఫోన్ మోగింది. కళ్యాణి...

''డాడీ! ఐ హేవ్ బాడ్ న్యూస్.ఫర్ యు. మీ ఫ్రెండ్ నాగరాజుగారి స్కూటర్ని నిన్న సాయంకాలం నాలుగున్నరకి ఆల్వాల్ ప్రాంతంలో ఒక లోడ్ లారీ డాష్ కొట్టింది. అతని ఎడమ మోచెయ్యి; ఎడమకాలు ఫ్రాక్చర్‌లు అయ్యాయి. వెంటనే స్పృహ తప్పి పడిపోయారట. బోలెడు బ్లడ్ పోయిందట. యాక్సిడెంట్ జరిగిన గంటన్నర తరువాత ఆయనను గాంధీ ఆసుపత్రికి చేర్చారట. పోలీసు వాళ్ళకుగానీ, ఆసుపత్రి వాళ్ళకుగానీ ఆయన ఎవరో తెలియలేదు. స్కూటర్‌లో ఉన్న లైసెన్స్ కాగితాల మీద ఉన్న పేరు, అడ్రసునీ బట్టి ఏమీ ఆధారాలు దొరకలేదట.

ఆ కాగితాలలో ఉన్న ఎల్లారెడ్డిగూడా అడ్రస్‌లో చూస్తే అక్కడ ఒక కొత్త అపార్ట్‌మెంట్ వుందట. ఆ అపార్ట్‌మెంట్లలో 'జగదీష్' అనే అబ్బాయిగానీ ఆ నంబరుగల స్కూటరుగానీ ఉన్న ఆచూకీ దొరకలేదుట. నేను ఆయన కేస్‌షీట్ చూశాను. కాంప్లికేషన్ ఏమీ లేదు. రెండూ సింపుల్ ఫ్రాక్చర్లే. బ్లడ్ ఇచ్చారు. ఇంకొక గంటలో స్పృహలోకి రావచ్చు. నేను ఇక్కడ నుంచి వాళ్ళ ఇంటికి ఫోన్ చేశాను. అదేదో ఎలక్ట్రానిక్ మెసేజ్

వస్తోంది తప్ప ఫోన్ ఎవరూ లిఫ్ట్‌చేయడం లేదు. ందు నాకు
చేత మీరు వెంటనే నాగరాజంకుల్‌గారి ఇంటి వెళ్ళి
వాళ్ళకి ఈ కబురు చెప్పండి. వాళ్ళు ఇంటి ద లేన
ట్టుంది. ఈ పాటికి వస్తేసరే, లేకపోతే ఒక స్లిప్ రాసి
తలుపుమీద అంటించి పక్క అపార్ట్‌మెంట్ ాళ్ళకి
కూడా చెప్పి అక్కడి నుండి ఆస్పత్రికి రండి. మరు
వచ్చేవరకూ నేను ఇక్కడే ఉంటాను. నా బాచ్‌మేట్ నళిని ఇక్కడ ఇంటర్న్ చేస్తోంది. తనే నాగరాజంకుల్‌ని చూస్తోంది. బ్లడ్‌కీ, ఎనస్థీషియాకీ, పెథిడిన్‌కీ కొంత డబ్బు కట్టాలి. అవన్నీ మేమిద్దరం చూసుకుంటాము. మీరు అమ్మకోసం చూస్తూ కూర్చోక వెంటనే మందాకినీ ఆంటీకి అంతా చెప్పండి. బై''

★ ★ ★

ఇవాళ ఆరవరోజు.

నాగరాజును ఆస్పత్రివారు నిన్న సాయంకాలం డిశ్చార్జి చేశారు. మా అమ్మాయి, హౌస్‌సర్జన్సీ చేస్తున్న నళిని కారు తీసుకురమ్మని ఫోన్‌చేస్తే వెళ్లాను.

ఆ వేళప్పుడు మందాకినిగారు అక్కడ లేరు. ాత్రి
తినటానికి తెచ్చుకొస్తానని ఇంటికి వెళ్ళారు. ర్జికల్
చీఫ్ రంగనాథరావుగారు మా అమ్మాయితో చెప్ ు.

''ఇతను క్రైసిస్ దాటిపోయాడు. ఇక్కడ ంచన
క్కరలేదు. తీసుకువెళ్ళండి. నాలుగు వా ంలో
ఫ్రాక్చర్లు సెట్ అయిపోతాయి. నా క్లినిక్కి తీ కొస్తే
చూస్తాను. ఈ ఎక్స్‌రేలు కూడా తీసుకురండి..

నాగరాజు ''పోదాం పదండి'' అన్నాడు.

''ఇంటికి ఫోన్ చేసి వెళితే మంచిదేమో'' అ ్నను.

''అవసరం లేదు'' అన్నాడు నాగరాజు.


''అది కాదు. ఆవిడ ఈ రాత్రికోసం ఏ జనం
వెళ్లాక ఏ బయలుదేరి వచ్చేస్తున్నారో ఏమిటో!

''మేము అక్కడికి వెళ్ళను. నీ దగ్గర కొన్ని జులు
ఉంటాను. నీకు ఇబ్బందైతే నాకు ఏదైనా ఒక స ారప
క్కు హోటల్‌లో గది చూసి పెట్టు''

నేను నిర్ఘాంతపోయాను. ''హోటల్ ర ము
వద్దు. మా ఇల్లూ వద్దు. నిన్ను నీ ఇంటికి ిబెట్టి
అక్కడ నిన్ను ఇదివరకటిలా కాకుండా తగిన ్ధతో
చూసుకోమని మీవాళ్ళకి పేరుపేరు ాసనీ
చెప్తాను. సంసారం అన్న తరువాత ఏవో చిన్న ి ్ కల
తలు రావచ్చు. అంతమాత్రం చేత...''

''నో!'' నాగరాజు బిగ్గరగా అరిచాడు.

''చిన్న చిన్న కలతలా? ఏం కాదు. మా మ ాలు
పర్మనెంట్‌గా విడిపోయాయి. అక్కడ నేను ఉం ఒక
టేబిల్ లాగానో, ఇంకా చెప్పాలంటే ఒక చీపురు లా
గానో పాతదైనంత మూలన పడి ఉండాలి. ఈ రకం
నేను గడచిన 20 నెలలుగా అనుభవిస్తున్నాను. ఇ



ఓపిక లేదు. నేను వేరే ఉండవలసిందే. స్కూటర్‌కి యాక్సిడెంట్ అయిందని తెలిసిన 24 గంటలలో పోలీసువాళ్ళకి ముడుపు చెల్లించి దానిని ఇంటికి చేర్చారు. నేను కూడా నా పేరున ఉన్న ఇల్లుని అమ్మేసి ఆ డబ్బు బేంకులో వేసుకొని ఫుల్ పెన్షన్‌తో సహా ఆ వడ్డీని ఓ అద్దె ఇంట్లో ఎంజాయ్ చేస్తాను. మా ఆవిడ ఆ సినిమా వైభవం అంతా వది లేసుకుని వచ్చిందా, ఓ.కె. లేకపోతే ఆ కోట్ల రూపాయల కొడుకుతో, ఆ మేనత్తతో సన్నాయి నొక్కులు నొక్కుకుంటూ వాళ్ళద గ్గరే ఉంటుంది. నేను పెట్టించిన టెలిఫోన్ వాళ్ళు హారే ఇంటికి మారిపోతుంది. నేను వేరే ఫోన్ పెట్టించుకుంటాను. నేను వాళ్ళకి ఫోన్ చెయ్యలేకపోయినా నేను బతికున్నానో, చచ్చిపోయానో తెలుసుకోడానికి వాళ్ళు ఫోన్ చెయ్యగలరు. నేను నా ఫోన్‌కి ఎలక్ట్రానిక్ ఆన్సరింగ్ మెషిన్ ఏదీ ఎటాచ్ చెయ్యను.''

''అసలు, నాగరాజూ! ఈ ఆన్సరింగ్ మిషన్ మీ ఇంట్లో ఎందుకు పెట్టించేవు?''

''నేను పెట్టించడమేమిటి? నా మొహానికి అంతపాటి హక్కు కూడానా ఆ ఇంట్లో? మావాడు స్టార్ అయ్యాడు. ప్రొడ్యూసర్ అయ్యాడు. వాడి అభిమానులకి, కష్ట మర్స్‌కి ఆ నంబరిచ్చుకున్నాడు. వాళ్ళందరూ నిమిషానికో ఫోను, 'మాకు వేషాలిప్పించండీ' అని కొందరు, 'మాకు ఉద్యోగాలిప్పించండీ' అని కొందరు. 'మీతో హీరోయిన్‌వెయ్యాలనుంది, ఐ లవ్ యు' అంటూ మరికొందరు..వాడిని విసిగిస్తున్నారట. అందుకని పై నుంచి వచ్చే కాల్స్ అందుకోకుండా అలా రక్షించుకున్నాడు. నా యాక్సిడెంట్ గురించి, నేను బతకాలంటే బ్లడ్ కావాలనే పరిస్థితి నుంచి కూడా రక్షించుకున్నాడు. వాడికోసం ఇంటికి వచ్చే రకరకాల జనాలకి చిరునవ్వులు, కాఫీలు అందించడానికి నేను అడ్డుగా ఉన్నానని నన్ను కిచెన్ పక్కని ఉన్న స్టోర్‌రూంలో సెటిల్ చేసేశారు. నాకోసం నా పరిచయస్తులు ఎవరైనా వస్తే నా పరిస్థితి కళ్ళారా చూసి-వీడితో ఇంక కుదరదులే- అనుకొని జారిపోయారు. నన్ను ఎవరైనా ఫోన్‌లో పిలవాలనుకుంటే ఆ సంగతి నాకు తెలియనే తెలియదు. ఈనెల నాలుగోతారీఖుని రఘురామయ్య నెల్లూరు నించి వచ్చి ఫోన్ చేసేడట. ఆ సంగతి అతను కార్డు రాసే దాకా నాకు తెలియలేదు. రఘురామయ్య అంటే సినిమాల్లో ఏదో వేషం కోసం వెంపర్లాడే కాండిడేటు కాదు. ఎనిమిదేళ్ళ కిందట మా ఆఫీసులో గుమాస్తాగా చేరి నా సలహామీద ఐ.ఎ.ఎస్‌కి రాసి నా శిక్షణలో ఆ పదవిని సాధించుకుని ఇప్పుడు నెల్లూరులో జాయింట్ కలెక్టరుగా ఉన్నవాడు.''

నాగరాజు ఆవేశం న్యాయసమ్మతమేగాని ఆరోగ్య సమ్మతం కాదని స్ఫురించి అతన్ని కారులో ఎక్కించుకుని హాస్పిటల్ వాళ్ళలో ఎవరికి ఇవ్వవలసినది వారికి ముట్టజెప్పి ఒక మజిలీకోసం మా ఇంటికి తీసుకొచ్చేశాను. ✪

భరాగో